
కథ

# వారసత్వం



ఉపద్రష్ట కృష్ణప్రియ

"పోస్ట్"

**"ఈ ఫోన్ల యుగంలో కూడా ఉత్తరాలు రాసే మహానుభావులెవరు చెప్మా! కొంపతీసి అత్తగారు కానీ కాదుకదా?..." అనుకుంటూ తలుపుతీసిన సునందకి గుమ్మంలో పడ్డ కార్డు కనిపించింది.**

"ఛ. ఛ. ఆవిడే. కవర్ రాయమని ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోదు". కార్డు తీసుకుని గభాల్న తలుపేసుకుని చదవసాగింది.

"చి॥ రవీంద్రను, చి॥ సౌ॥ సునందను,

ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగా దీవించి"

'దీవించడానికేమీ డబ్బు ఖర్చు కాదుగా. దండిగా దీవిస్తుంది 'మహానుభావురాలు' అనుకుంది సునంద. మళ్లీ చదవడం మొదలుపెట్టింది.

"మీ అమ్మ వ్రాయునది. నువ్వు చెప్పావని గణేశ్ మీ పొలానికి ఓ బేరం కుదిర్చాడు. ఎలాగూ పొలం అమ్ముకుంటున్నారు కనుక ఇక్కడికి వచ్చే పని మీకు పెద్దగా ఉండదు కనుక, ఓసారి వచ్చి పోరాదా, నాయనా! మీ అందర్నీ చూడాలని యిదిగా ఉంది. అన్నయ్యని అందర్నీ 'సంక్రాంతి పండుగకి' తీసుకు రమ్మనమని కళ్యాణీ, గణేషు గట్టిగా చెప్పారు. పిల్లలకి ఆశీస్సులు.

ఇట్లు
ప్రేమతో
మీ అమ్మ సుబ్బమ్మ వ్రాలు."

'అమ్మయ్య. పొలం బేరం కుదిరిందిట. దాంతో ఇక్కడో ఫ్లాట్ కొనుక్కుంటే హాయిగా, దర్జాగా వుంటుంది. ఆ పల్లె వెళ్లాలంటేనే ఎలర్జీ తనకి. అయినా 'ఆ ముసల్ది' చెప్పినట్లు సంక్రాంతికి వెడితే సరీ. ఆవిడ కోరికా తీర్చినట్లు ఉంటుంది, డబ్బులూ తెచ్చుకోవచ్చు.' అనుకుంది. రవీంద్ర రాగానే కాఫీతోపాటు, కార్డు కూడా అందించింది. ఉత్తరం చదువుకున్న రవీంద్ర దీర్ఘంగా నిట్టూర్చాడు.

"పెద్దావిడ రమ్మంటూ రాశారుకదా. ఓసారి వెళ్ళొస్తే పోతుంది. పిల్లలు కూడా ఎక్కడికేనా వెడదామని గొడవ పెడుతున్నారు." అంది సునంద.

ఇప్పటిదాకా ఒక్కసారి కూడా ఆ పల్లెటూరికి తాను వెళ్ళడానికి గానీ, పిల్లల్ని పంపడానికి గానీ ఇష్టపడని సునంద మొదటిసారిగా వస్తాననడమూ, 'ఆ ముసల్ది' అనే తన తల్లిని 'పెద్దావిడ' అనడమూ అతడి దృష్టిని దాటిపోలేదు.

***

"అడుగో, బాబాయ్ వచ్చేశాడు నాన్నా. బాబాయ్! హాయ్ బాబాయ్." అంటూ రైల్లోంచే కేకపెట్టాడు గోపి. స్వాతి తొంగి చూసింది ఆనందంగా. ఆ వూళ్ళో రైలు ఎక్కువసేపు ఆగదు. రవీంద్ర, సునందా పిల్లలూ, సామానుతో దిగంగానే కూత వేసుకుంటూ బయల్దేరిపోయింది.

"బాగున్నావురా. గన్ను బాబూ" రవీంద్ర తమ్ముడ్ని కౌగలించుకుంటూ

అన్నాడు ఆర్ద్రంగా.

"ఆ ఆ.. ఏం వదినా, బాగున్నావా? ఏరా గోపీ, ఏమ్మా స్వాతీ ప్రయాణం బాగా జరిగిందా?" అంటూ. "రేయ్ మల్లిగా ఆ సూట్‌కేసులు పట్టుకు నడు." అంటూ బేగ్గు, వాటర్ బేగ్గూ అందుకుంటూ ముందుకు నడిచాడు గణేష్.

"ఏదైనా టేక్సీ మాట్లాడకపోయావా గణేశ్" అంది సునంద ఎడ్లబండిని చూస్తూ ముఖం ముడుచుకుని. "ఎందుకు వదినా! మన బండి ముందర, మా వూళ్లో టాక్సీలు బలాదూరు. ఈసారికి ఇలా కానియ్యి. ఇటుపైన టాక్సీలో వద్దురుగానిలే" అన్నాడు గణేశ్.

రవీంద్ర తొట్టెలో కూర్చున్నాడు. గోపీ, స్వాతీ గబగబా బండి ఎక్కి, బండి అలంకరణనీ, ఎడ్లనీ, చెరణాకోలనీ తెగ పరిశీలించేస్తున్నారు.

సునందకి తప్పలేదు. నుదురు చిట్లించుకుంటూ ఎక్కింది. దారిపొడుగునా గతుకలు వచ్చినప్పుడు పిల్లలు కేరింతలు పెడుతూ ఉంటే, సునంద తిట్టుకోసాగింది. ఊర్లోకి అడుగు పెట్టిన దగ్గర్నించీ 'ఎవురదీ. మునసబుగారి పెద్ద కోడలా?' 'ఏం రవీందరబాబూ బాగున్నావా?' 'గోపీబాబూ, సాతి అమ్మలే. ఎంతోళ్ళయినారయ్యా?'

"ఎన్నాళ్ళకి వొచ్చావయ్యా రవీందరబాబూ" అంటూ పలకరిస్తుంటే రవీంద్ర ఆనందంగా, ఆప్యాయంగా సమాధానాలు చెప్పసాగాడు. "బాబాయ్! ఈ వూళ్ళో మీరు బాగా ఫేమస్ లాగుందే.' గోపి. "ఫేమస్సా, గాడిద గుడ్డా! పల్లెటూళ్ళలో అన్నీవింతే. ఎవరైనా పట్నం వాళ్ళూ కనిపిస్తే చాలు. నోరు వెళ్ళబెడతారు." విసుక్కుంది సునంద.

ఇల్లు చేరింది బండి.

"ఓవ్. ఆగూ... ఆగు. ఓవ్." అంటూ బండి ఆపాడు గణేశ్. మల్లిగాడు గబగబా స్టూల్ తెచ్చి సునంద దిగడానికి వీలుగా వేశాడు.

రెండు శుభ్రంగా తోమిన ఇత్తడి చెంబులతో నీళ్లు తెచ్చింది కళ్యాణి, "అన్నా! వదినా! బావున్నారా? ఏరా గోపీ, స్వాతీ... నేను గుర్తున్నాన్రా?... ముందు కాళ్ళు కడుక్కోండి." అంది ఆప్యాయంగా.

"అత్తా!" అంటూ పిల్లలు ఆమెని చుట్టేశారు.

"ప్రయాణం బాగా జరిగిందామ్మా సునీతా... నాయనా, రవీంద్ర" అంటూ వచ్చింది సుబ్బమ్మ.

వచ్చగా పేడ కల్లాపి చల్లిన వాకిలినిండా పెద్ద పెద్ద ముగ్గులున్నాయి. ముగ్గులమీద గొబ్బెమ్మలు, పైన గుమ్మడిపూలూ, బంతిపూలూ పెట్టి ఉన్నాయి. ముగ్గులమీద పసుపూ కుంకం చల్లడం వల్ల ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంది.

ఇల్లు పూరిల్లే అయినా గచ్చులనిండా ముగ్గులేయడం వల్ల ఎంతో అందంగా అనిపించింది పిల్లలకి.

"గడపలు ఎంత బాగున్నాయి అత్తా. ఈ బంతిపూలు, మనింట్లో వేనా? గుమ్మాలకి ఎంత బాగా కట్టారో" పచ్చగా పసుపు రాసిన గడపలనీ చక్కగా అలంకరించిన గుమ్మాల్నీ చూస్తూ అడిగింది స్వాతి. 'ఇదేంటత్తా'. 'పురి'ని చూపిస్తూ, అడిగాడు గోపి. "దీన్ని 'పురి' అంటారు బాబూ. దీంట్లో ధాన్యం నిలవచేస్తారు' "అమ్మో మనం కూడా రిచ్చేనన్నమాట. డాడీ ఇదంతా మనిల్లేనా?" స్వాతి 'ఇదే కాదమ్మా, అదిగో ఆ సావడి కూడా మనదే. ఇంకా పెద్ద పెరడు వుంది.' అంటూ పిల్లలిద్దర్నీ లోపలికి తీసుకెళ్ళింది సుబ్బమ్మ. పెరటినిండా బంతీ, నంది వర్ధనం, మందార, గన్నేరు లాంటి పూలమొక్కలే కాకుండా బాదం, జామ, బొప్పాయి, సీతాఫలం, అరటిమొక్కల్ని చూస్తూనే 'బాబాయ్! నిజంగా ఇదంతా మనిల్లేనా?' అన్నాడు గోపి విస్మయంగా. 'నిజ్జంగా మనదే.' అన్నాడు గణేష్ నవ్వుతూ. 'వ్వావ్. బొప్పాసి పళ్ళు... ఓ యాభై ఉంటాయా?'. 'అన్నయ్యా!, అరటి గెలచూడు, వీళ్ళేం కొనుక్కో అఖ్ఖరలేదు'. 'ష్. గట్టిగా అనకండి. దిష్టి దిష్టి తగులుతుంది.' అంది సుబ్బమ్మ మురిపెంగా.

"అబ్బ. భలే జాంకాయలు." గభాలున చెట్టెక్కాడు గోపి. 'ఈ దండలేంటత్తా' అంది స్వాతి.

"ధనుర్మాసం వచ్చిన దగ్గరనించీ గొబ్బెమ్మలు పెడతాం కదా. అవి ఇ అలా పిడకలు వేసి, ఎండాక, ఇలాగ దండలు గుచ్చుతాం. రేపు భోగిమంటలో వేస్తాం."

"మనింట్లో భోగిమంట వేస్తారా?" ఆశ్చర్యంగా అంది స్వాతి. "ఓ. రేపు నువ్వే చూస్తావుగా." "పిల్లలకి కాస్త పాలూ అదీ ఇచ్చే దేవన్నా వుందే." అంది సుబ్బమ్మ.

"రండి. రండి ఇంట్లోకి. ముందు పాలు తాగండి."అంటూ కళ్యాణి 'దాలి'లో కుండలోని పాలని రెండుగ్లాసులలో పోసి పంచదార కలిపి ఇచ్చింది.

"అబ్బ. పాలు చాలా బాగున్నాయి కదరా అన్నయ్యా". అంది స్వాతి. "మరే" అన్నాడు గోపి మూతి తుడుచుకుంటూ.

పిల్లలు అలాగ ఏవీ ఎరగని ఏబ్రాసుల్లాగ ఆడపడుచూ మరిదీ, అత్తగారి వెంట తిరగడం సునందకి చాలా చిరాగ్గా వుంది.

రవీంద్ర కుటుంబంతో వచ్చాడని తెలిసి ఊళ్ళో వాళ్ళు జున్నూ, వేరుసెనగలూ, తేగలూ తీసుకుని వచ్చి పలకరిస్తూంటే పట్నంలో మంచి నీళ్ళివ్వడానికి కూడా మొహాలు చూసుకునే ఆంటీలూ, అంకుల్సూ గుర్తుకు వచ్చారు గోపికీ, స్వాతికీ.

ఆ రాత్రి ఆరుబయట పడుకున్నారంతా చల్లని వెన్నెల తెల్లగా పరుచుకుంటూంటే, పక్కలు చల్లగా ఉండి ఎంతో హాయిగా అనిపించింది గోపీకి. వేపచెట్లు రెమ్మలతో విసనికర్రలతో వీచినట్లు వీస్తూ ఉంటే ఎంతో హాయిగా, అద్భుతంగా అనిపించింది స్వాతికీ, గోపికీ.

***


"లేవండి. లేవండి. భోగిమంట వేస్తున్నారు." అంటూ లేపింది కళ్యాణి.

ఓ గుంట తవ్వి నీళ్ళు జల్లి ముగ్గువేసి పెద్ద పెద్ద కర్రలు పెట్టి వెలిగించారు. పిల్లలూ, పెద్దలూ దాని చుట్టూ చేరారు చలికాచుకుందుకి. కళ్యాణి భోగిపిడకలు తెచ్చివేసింది. అందరూ తీరిగ్గా కబుర్లాడుకొంటూంటే పక్షుల కిలకిలా రావాలమధ్య తెల్లవారసాగింది. దూరాన తుమ్మ చెట్ల గుబుర్ల మధ్య నించి ఉదయించే సూర్యుడు చాలా అద్భుతంగా కనిపించాడు గోపీకి. వెంటనే ఆ అందాన్ని తన కెమెరాలో బంధించాడు.

## ఆమీర్ కాంట్రాక్టు

భార్యకు విడాకులిచ్చి ఇంటా, బయటా తన పేరు పాడు చేసుకున్నాడు బాలీవుడ్ నటుడు ఆమీర్ ఖాన్. కానీ అతనికి డిమాండేమీ తగ్గలేదు. దర్శకుడు కేతన్ మెహతా తీస్తున్న 'ద రైజింగ్' చిత్రంలో ఆమీర్ హీరో. ఈ చిత్రంలో చేస్తున్నందుకు ఆమీర్‌కు ముట్టే పారితోషికం అక్షరాలా ఎనిమిది కోట్ల రూపాయలు. కానీ కేతన్ పెట్టిన శరతేమిటంటే. ఈ చిత్రం పూర్తయ్యే దాకా ఇంకెవరి చిత్రాల్లోనూ ఆమీర్ చెయ్యకూడదని. అందుకొప్పుకున్న ఆమీర్ ఆ విషయం పరిశ్రమలో ప్రకటించాడు కూడా. ఇప్పుడు తలలు పట్టుకూర్చున్నవారిలో ఆశుతోష్ గొవారికర్, అమితాభ్ బచ్చన్ కూడా వున్నారట పాపం!

ఎస్.



కళ్యాణీ పాలచెంబూ, నీళ్ళూ అందుకో. పాలు తియ్యాలి. "అంటూ కేకపెట్టాడు గణేష్.

"బాబాయ్! మేమూ వస్తాము." అంటూ గోపీ, స్వాతీ వెంటపడ్డారు. "ఏముందర్రా అక్కడ. మరీ దేబిరిగొట్టు వెధవల్లాగ... అన్నీ వింతేనా? ముందు బ్రష్ చేసుకోండి."అని సునంద అంటున్నా వాళ్ళు పట్టించుకోడం మానేశారు.

రవీంద్ర వాళ్ళని అనుసరించాడు. దూడని తల్లిదగ్గర పాలు చేపనిచ్చి, లాగి గుంజకి కట్టాడు గణేష్.

గేదె, అటూ ఇటూ కదులుతూంటే "ఏయ్. ఆగూ. కుదురుగా నిలబడూ. అదిగో అదే. చెప్పినమాట వినకపోతే దెబ్బలు తప్పవు." అంటూ వెన్నుతట్టే, ముట్టె పట్టుకునీ గణేశ్ అంటూంటే కుదురుగా నిలబడింది గేదె. ఆతడు చెకచెకా పాలు తీస్తూంటే వింతగా చూశారు పిల్లలు. అదీ ఫోటో తీసాడు గోపి.

పాలు పట్టుకుని లోపలికి వెళ్ళేటప్పటికి పెద్ద కవ్వంతో, నిలబడి వెన్న చిలుకుతోంది కళ్యాణి.

"వ్వావ్. అత్తా. గొల్లభామలా గున్నావ్. తెల్సా." అంటూ 'క్లిక్' మనిపించాడు గోపి.

"మీ అమ్మ తిట్టకుండా మొహాలు కడుక్కుని రండి. పాలు తాగుదురు గాని." అంది కళ్యాణి. గోపీ స్వాతీ బయటకి నడిచారు. "అయినా పిల్లలకి అన్నీ వింతలే అయినాయి. ఓనాడైనా ఇక్కడకి తీసుకుని వచ్చి నాల్రోజు లుండినట్లైతే, పాపం, మరీ ఇలాగ ఉండేవారు కాదు. ప్చ్." అంది సుబ్బమ్మ రవీంద్రతో. "ఊరుకోమ్మా. అక్షరలేని మాట లెందుకు?" అంటూ కవ్వం శుభ్రంగా ఊడ్చి ఓ వారపెట్టి కుండలో నీళ్ళు చిలకరించి పెద్దముట్టుగిన్నెనిండా వెన్న తీసింది కళ్యాణి.

"బాప్‌రే. ఎంత వెన్నో." కేక పెట్టాడు గోపి. సుబ్బమ్మ పిల్లలిద్దరికీ చేతుల్లో వెన్నముద్దలు పెట్టి, ఆ చెయ్యి కాళ్ళకి రాసింది.

"ఎంత బాగుందే బామ్మా. ప్రతి హాలిడేస్‌కీ మేము యిటుపై ఇక్కడికే వస్తాము" అన్నాడు గోపి. "ఉత్త కక్కుర్తి వెధవ్వి. వెన్న ఎరగవుట్రా. కంట్రీబ్రూట్ లాగ పొద్దున్నే ఏంట్రా ఆ తిండి?" అంది సునంద వళ్ళ బిగువున. గోపీ పట్టించుకోడం మానేశాడు. ఎవరూ ఏమీ మాట్లాడలేదు. తన పెంపకంలో పెరగిన పిల్లలు ఎంతో డిగ్నిఫైడ్‌గా ఉంటారనుకుంటే, మరీ ప్రతి చిన్న విషయానికీ ఇంత బయట పడిపోతూంటే చాలా చిరాగ్గా ఉంది సునందకి.

ఆ సాయంత్రం స్వాతికి సుబ్బమ్మ లంగా జాకట్టు, ఓణీ వేసి, ఆవిడ మెళ్ళో ఉన్న చంద్రహారం. వేసింది. జడగంటలు వేసి పూలజడ కుట్టింది కళ్యాణి. సాయంత్రం బొమ్మలకొలువు పెట్టారు ఇంట్లో, పిల్లల ఆనందానికి హద్దు లేకపోయింది.

సంక్రాంతి నాడు అత్తగారి మాట కాదనలేక పొద్దున్నే స్నానంచేసి పసుపూ కుంకం దారపోసుకుంది సునంద. వచ్చిన ముత్తైదువలకి తాంబాలాలు ఇచ్చుకుంది, కళ్యాణి అన్నీ అమర్చి అందిస్తే.

సుబ్బమ్మ మడికట్టుకుని పిండివంటలు చేస్తూఉంటే కళ్యాణి సాయం చేసింది.

'కనుమ'రోజు పశువుల్ని శుభ్రంగా కడిగి తెచ్చి ఎడ్లకి కొమ్ములకి కుచ్చులూ, మెడలో కొత్త పూసల పేరులు వేశాడు గణేశ్. ఆవులకీ, మొహాన పసుపురాసి కుంకం పెట్టింది కళ్యాణి.

తువ్వాయిలు ఆమె అలంకరిస్తున్నంతసేపవా ఇటూ అటూ తిరుగుతూంటే "ఇదిగో, ఇందుకే మిమ్మల్ని విప్పనిదసలు" అంటూ గణేశ్ కసురుతూంటే ముచ్చటగా చూశారు స్వాతీ, గోపి.

"బాబాయ్ నీకు ఇవంటే చాలా ప్రేమ కదూ." అన్నాడు. "ఎవరి కుండదురా? ఈ పసువులూ, ఈ నేలా, పొలాలూ మా శరీరంలో ఒక భాగం లాంటివి." అంటూండగా గణేష్ ముఖం పాలిపోయింది.

"ఏమిటా కారణం?" అని వెనుతిరిగిన గోపీకి ఎవరో ఒకాయన తెల్లని పంచ, షర్టుపైన ఓ టవల్ వేసుకుని కనిపించాడు. ఆయన వెనుక ఇంకో కొత్త మనిషి. "ఏదండీ. ఇదేనా సావడీ, రవీంద్ర బాబు గోరిదీ?" అన్నాడాతను. "ఇదేనండీ. రండి" అంటూ ఆహ్వానించాడు గణేశ్, కళ్యాణి గబ గబా ఇంట్లోకి నడిచింది.


వాళ్ళు పొలమూ, స్థలమూ కొనుక్కుందికి వచ్చిన వాళ్ళని అర్థం అయింది గోపికి.

అందరూ వాకిట్లో సమావేశం అయారు.

"గణేష్. నీకు తెలవందేం ఉంది? ఈ ఏడు పంటలూ బాగలేవు. ఎకరం లక్షకన్నా పలకడంలేదు. సావడి ఓ పదేలు వేస్కో. మొత్తం 'మూడూ పది' చేసుకో." అన్నాడు ఒకాయన. "ఎందుకు పుల్లయ్యా. నీతో కుదర్దుగానీ, మేం ఇంకొాళ్ళ చూసుకుంటాంలే." అంటూ ఇంట్లోకి నడిచాడు గణేశ్. "గణేశ్ బాబూ. ఇంకోమాట" అని వాళఅళు అరుస్తున్నా ఆతడు పట్టించుకోలేదు. వాళ్ళు బయటకి నడిచారు. సునందకి వాళ్ళు వెళ్ళిపోతే మరోబేరం ఎప్పుడు వస్తుందోనని ఆదుర్దా ఎక్కువైంది. "ఏంటి గణేశ్ ఇదీ. వాళ్ళు వెళ్ళిపోతున్నారు." అంది "గాభరాపడకు వదినా. మీ ఆదుర్దా చూసేవాడు ఎంతో కొంతకి

## వివేక్‌తో ఐశ్వర్య ఆంగ్లచిత్రం


**బెం**గాలీసుందరి ఐశ్వర్యారాయ్ ఆంగ్లచిత్రంలో చేస్తున్నదని అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ చిత్రంలో హీరోగా 'కంపెనీ. దమ్. సాథియా. రోడ్' చిత్రాల హీరో వివేక్ ఒబెరాయ్‌ని తీసుకున్నారు హాలీవుడ్ నిర్మాతలు. ఆ చిత్రం పేరు 'ద ఇన్వేడర్స్.' దీన్ని 200 కోట్ల రూపాయల మెగా బడ్జెట్‌తో తీస్తున్నారు. దీని నిర్మాత మరారీచిత్రాలు నిర్మించిన అజయ్ ఝుంకార్. ఇంతకు మునుపే అజయ్ 'సర్కార్‌నామ్. లక్రూ' వంటి మెగా బడ్జెట్ చిత్రాలను నిర్మించాడు. చూద్దాం. హాలీవుడ్ వారు. బాలీవుడ్ జనంతో కలిసి ఈ చిత్రం ఎలా వుంటుందో! ఎన్.



తెగ్గొడదామని చూస్తున్నాడు." అన్నాడు. "గాభరా పీకెందుకుంటుందయ్యా. అవతల అపార్టుమెంటుకి డబ్బు కట్టాల్సింది మేము." అంటూ చెప్పింది. గణేశ్ అదేమీ పట్టించుకోకుండా నులకతాడు పేనుకోసాగాడు.

సాయంత్రం చీకటి పడుతుండగా వచ్చాడు పుల్లయ్య, "ఏటి గణేశ్‌బాబూ, మరో మాటేదైనా ఉందా? అంటూ "ఏం చెప్పమంటావు పుల్లయ్యా! మా వదినేమో మరీ యింతతక్కువకి తెగ్గొడుతున్నావేంది గణేశ్! అని కోపంగా ఉంది. నీకు అంతకష్టమైతే మానుకో. ఎకరం లక్షన్నరకి తగ్గేది లేదు. సావిడి ఇరవైవేలు. అంతే." అన్నాడు గణేశ్. ఈ అలికిడికి అందరూ బయటకి వచ్చారు. సుబ్బమ్మ మధ్యాహ్నం నించీ పురి వెనకాల నులకమంచం వేసుకుని ముసుగు కప్పుకుని పడుక్కునే ఉంది.





"సరే. మొత్తం నాలుగుకి చేసుకో. ఏంటి రవీంద్రబాబూ. నువ్వేటీ మాట్లాడవ్." అన్నాడు పుల్లయ్య.

"ఆయన సరేనంటున్నారు. మీరు వెంటనే సొమ్ము తీసుకుని రండి. మాకు మళ్ళీ మళ్ళీ రావడం కుదర్దు. మౌనంగా అలా ఊరుకుంటారేం? నోరు విప్పి చెప్పండీ" అంది సునంద. ఓ యాభైవేలు బయానాగా రవీంద్ర చేతిలో పెట్టి అగ్రిమెంటు పత్రం రాయించుకుని వెళ్ళిపోయారు వాళ్ళు. సునందకి గొప్ప సంతోషంగా ఉంది. అందరూ ఎవరి ఆలోచనల్లో వారుండటం వల్లా నిశ్శబ్దం అలుముకుంది ఇంటినిండా.

సంధ్య, చీకటి లోకి జారుకుంది. అందర్నీ భోజనాలకి లేపింది కళ్యాణి. అప్పుడు చూశాడు గోపి బామ్మ అలాగే పడుకుని ఉండడం.

"లేవే బామ్మా, అన్నం తిందువుగాని" అన్నాడు ఆమె దగ్గర చేరి. "నాకు ఆకలిగా లేదు. మీరంతా కానీండి నాయనా" అందావిడ. "ఆవిణ్ణి వదిలెయ్ గోపీ. రండి మనం భోంచేద్దాం." అన్నాడు గణేశ్ "ఆవిడెందుకు లేస్తుంది? ఈ పొలం అమ్ముకుని మనం బాగుపడిపోతామని ఆవిడకి మంటగా ఉంది" అంది సునంద ఉక్రోషంగా.

దెబ్బ తిన్నట్లుగా చూశాడు రవీంద్ర. ఉగ్రమూర్తిలా వెనుతిరిగిన గణేశ్, తమాయించుకుని" అవును గోపీ ఆవిడకి గుండెల్లో చెప్పలేని మంటగా ఉంది.

ఆవిడ నలభై ఎకరాల ఆసామిని కట్టుకున్నప్పుడు మా తాత గారు "తల్లీ, ఈ నేలని నీ తల్లి కన్న ఎక్కువగా నువ్వు చూసుకున్న నాడే నిలుస్తుంది. ఈ నలభై ఎకరాల్ని నీ చేతిలో పోస్తున్నా నమ్మా." అన్నాడుట. అప్పుడావిడ వయసు పది సంవత్సరాలు.

"ఏదో అవసరాలకి పొలం అమ్మకా తప్పడంలేదు. అమ్మిన ప్రతిసారీ ఆవిడ యిలాగ మంచం పట్టడమూ మామూలైపోయింది. ఆవిడకీ, ఆ పొలానికీ అవినాభావ సంబంధం ఉంది. ఉత్తపల్లెటూరి మనిషికదా! మనం ఆలోచించినట్లు ఆలోచించే జ్ఞానం లేదు ఆవిడకి. ఎంత చెప్పినా అర్థం చేసుకోదు. ఆవిడ బ్రతుకిల్లాగ వెళ్ళమారి పోవలసిందే. దాగోపీ, దామ్మా స్వాతీ మనం భోంచేద్దాం." అని గణేశ్ అంటూ ఉంటే గోపీకి, స్వాతికీ దుఃఖం వచ్చింది ఎందుకో.

ఆ రాత్రి బామ్మదగ్గరే పడుకున్నాడు గోపి. ఆవిడ నెమ్మదిగా పెట్టే వెక్కిళ్ళు అతడి గుండెను అలలు అలలుగా తాకుతూనే ఉన్నాయి రాత్రంతా.

తెల్లవారింది, యాంత్రికంగా, రెండ్రోజులు గడిచాయి. "గణేశ్" అంటూ వచ్చాడు పుల్లయ్య.

"రండి రండి" అంటూ ఆహ్వానించింది సునంద ఆనందంగా. గణేశ్ అతడిని కూర్చోపెట్టాడు. కళ్యాణి కాఫీ ఇచ్చింది. రవీంద్ర మౌనంగా కూర్చున్నాడు. పెరట్లో ఉన్న గోపి గభాలున వాకట్లోకి వచ్చి "అమ్మా. ఆయన్ని వంపించెయ్. మనం ఈ పొలం అమ్మడం లేదు." అన్నాడు. అందరూ దిగ్భ్రాంతిగా చూడసాగారు. "రేయ్. నీకెందుకురా అఖ్ఖరలేని సంగతులు?" అంది సునంద "ఏమైంది నాన్నా!" అన్నాడు రవీంద్ర "గోపీ! మనం ఫ్లాట్ కొనుక్కుందామనుకున్నాం కదా." అంది సునంద అనునయంగా.

## మరీ అంత పిచ్చా?

ప్రముఖచిత్రకారుడు ఎం.ఎఫ్. హుసేన్‌ను అంతా 'మాధురీ ఫిదా హుసేన్'గా పిలుస్తారు. మాధురి చేసిన 'హమ్ ఆప్ కే హైఁ కౌన్?' చిత్రాన్ని లెక్క లేనన్నిసార్లు చూసినవాడు ఒక్క హుసేనే. ఎలాగూ మాధురి జీవితంలో స్థిరపడిపోయింది. నేటి హాట్ స్టార్ ఐశ్వర్యారాయ్ కనుక. ఎవరో హుసేన్‌తో ఐశ్వర్య చిత్రాలు గీస్తాడేమోనని అడిగారట. దానికి హుసేన్ నవ్వుతూ. "మీరింకా గమనించనే లేదా? నిజానికి మధుబాల ఒకప్పటి గొప్ప అందగత్తె. కానీ మాధురిలో వున్న ఆ విలాసం, ఆ 'ఇది' మధుబాలలో కూడా లేవు తెలుసా?" అన్నాట్ట. కానీ మాధురి తరువాత మాయావతి చిత్రాలు గీస్తానని చెప్పాట్ట. అది విన్న జనం హుసేన్‌కు కళ్ల పరీక్ష అవసర మంటున్నారట!

ఎస్.

"వద్దు. మాకు ఫ్లాటు వద్దు. సరేనా? ఇన్నాళ్ళూ మమ్మల్ని ఈ యింటికి దూరంగా పెంచడంవల్ల, మన ఇంటికన్నా అపార్టుమెంటు బాగుందనుకున్నాం, కానీ ఈ వాతావరణం నాకు బాగా నచ్చిందమ్మా. ఇది నాన్నగారి స్వార్జితం కాదు. ఇది అమ్మడానికి ఆయనకి, నా యిష్టం లేకుండా, హక్కులేదు. ఇది నాకు కావాలి." అన్నాడు మొండిగా.

"ఏమిటండీ మీరేం మాట్లాడరు?" గాభరాగా అంది సునంద. "మీకు విరుద్ధంగా నేను ఎన్నడూ ఏమీ మాట్లాడలేదని నీకు తెలియదా సునందా?" అన్నాడు రవీంద్ర.

"నే మళ్ళా కలుస్తాలే గణేశ్!" అంటూ బయటకి నడిచాడు పుల్లయ్య. దబదబా అడుగులేస్తూ లోనికి నడిచింది సునంద. "ఏంటే బామ్మా. బారెడు పొద్దెక్కిన లేవ్వేమే? వెన్నపెట్టవా?" అన్నాడు గోపి.

"మా నాయనే. అంతకంటానా?" అంటూ లేచింది సుబ్బమ్మ. ■